క్లుప్తంగా

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శ



పరామర్శిస్తున్న ప్రవీణ్‌కుమార్

బోయినపల్లి: జగ్గారావుపల్లి గ్రామానికి చెందిన బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి తండ్రి మాంకాళి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం తిరుపతి కుటుంబాన్ని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. రాష్ట్ర నాయకులు దొడ్డె సమ్మయ్య, రంగు సంపత్, నల్లాల శ్రీనివాస్, మేకల రవీందర్ తదితరులు న్నారు.

ల్యాండ్ సర్వేయర్ ఉచిత శిక్షణ

సిరిసిల్లటౌన్: 18నుంచి 35లోపు వయసున్న పురుషులకు ఉచితంగా ల్యాండ్ సర్వేయర్ శిక్షణను ఇస్తున్నట్లు సిరిసిల్ల నేషనల్ అకాడమీ కన్‌స్ట్రక్షన్(న్యాక్) ఇన్‌చార్జి గంగాధర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ, ఉచిత శిక్షణ, ఉపాధి కల్పన, న్యాక్ ఆధ్వర్యంలో మూడు నెలలపాటు ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్, ఆపై చదువులు కలిగినవారు అర్హులని పేర్కొన్నారు. పదోతరగతి లోపు చదివినవారికి ప్లంబింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈనెల 11 లోపు సిరిసిల్ల తహసీల్ కార్యాలయం పక్కన న్యాక్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

విద్యార్థులకు బెల్టులు ప్రదానం



బెల్టులు అందిస్తున్న వసంత్‌కుమార్, మన్నాన్

వేములవాడ: వేములవాడలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు వివిధ జిల్లాల నుంచి 600 మంది విద్యార్థులు హాజరయ్యారు. పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ వసంత్‌కుమార్ బెల్టులు ప్రదానం చేశారు. కరాటే మాస్టర్ ఎంఏ మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ పరీక్షలో ప్రతిభ

వేములవాడ: చుక్క లక్ష్మీబాయ్ రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటి రాష్ట్రస్థాయిలో శ్రీకృతి 2వ ర్యాంక్, పూజ 5, వైష్ణవి 6, అలేఖ్య 8వ ర్యాంకు సాధించారు. హైదరాబాద్ జూబ్లీ ప్లాటినం ఆడిటోరియంలో ప్రొఫెసర్ కోదండరాం మెమెంటో, సర్టిఫికెట్లు అందించారు.

పూర్వ విద్యార్థుల శ్రమదానం

తంగళ్లపల్లి: మండెపల్లి ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆదివారం శ్రమదానం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలోని చెత్తాచెదారాన్ని తీసేసి శుభ్రం చేశారు. 2003–04 పదోతరగతి విద్యార్థులు శ్రమదానంతో పాఠశాలను పరిశుభ్రం చేయడంతో పలువురు అభినందించారు.

సీఎం, మంత్రి, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

తంగళ్లపల్లి(సిరిసిల్ల): నర్సింహులపల్లె రైతులు ఆదివారం గ్రామ చెరువు వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. పంట పొలాలకు సాగునీరందించేందుకు రంగనాయక సాగర్ నుంచి నీరు విడుదల చేయడంతో చెరువులు మత్తళ్లు దూకుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ బైరినేని రాము, రైతులు రెడ్డిమల్ల నర్సయ్య, మహిమల రాజు, తిరుపతిరెడ్డి, చంద్రం, శ్రీను, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

తంగళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం జెడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేశారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్(ఎస్‌డీఎఫ్ నిధులు)తో పాపయ్యపల్లెలో డ్రైనేజీ నిర్మాణం, మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాని రాంలింగారెడ్డి, ఎంపీటీసీ ములిగె దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అయోధ్యకు ఎల్లారెడ్డిపేట భక్తులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రానికి చెందిన భక్తులు అయోధ్య రాముడి దర్శనానికి ఆదివారం తరలివెళ్లారు. ఎల్లారెడ్డిపేట నుంచి పెద్దపల్లి జిల్లాకేంద్రానికి చేరుకొని.. రైలు మార్గంలో అయోధ్య చేరుకుంటారు. యమగొండ బాల్‌రెడ్డి, సాన రవి, తాడ ప్రభాకర్‌రెడ్డి, గుండాడి రాంరెడ్డి తదితరులున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ముస్తాబాద్: నామాపూర్ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురిని ఆదివారం అరెస్టు చేసినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. సమాచారం మేరకు వారి నుంచి సెల్‌ఫోన్లు, రూ.1,400 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని అన్నారు.

జ్ఞాపకాల దొంతరలో..



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

- 35 ఏళ్లకు కలుసుకున్న పూర్వ విద్యార్థులు
- ఆత్మీయ సమ్మేళనానికి అమెరికా నుంచి వచ్చిన ముగ్గురు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఒకే చెట్టు నీడన.. ఒకే తరగతి గదిలో బాల్యంలో పదేళ్లపాటు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలిసి గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. రోజంతా సంతోషంగా గడిపారు. అప్పుడు విద్యాబుద్ధులు చెప్పి తమ ఉన్నతికి కారణమైన ఉపాధ్యాయులను ఆత్మీయంగా సత్కరించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ పాఠశాలలో 1988–89 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల వేదికగా ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 35 ఏళ్ల తరువాత కలుసుకున్న వారు ఆటపాటలతో సందడి చేశారు. ఒకటోతరగతి నుంచి పదోతరగతి వరకు ఒకే పాఠశాలలో చదువుకున్న 70 మంది పూర్వ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం వివిధ ప్రాంతాలు, విదేశాల్లో స్థిరపడ్డారు. అమెరికా నుంచి ముగ్గురు ఆత్మీయ సమ్మేళనానికి వచ్చారు. వీరిలో చాలామంది ఇప్పటికే పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. పూర్వ విద్యార్థి బుస్స గంగాధర్ చిన్ననాటి మిత్రులు, ఉపాధ్యాయులకు గోడ గడియారాలను జ్ఞాపకంగా బహూకరించారు.

ఉపాధ్యాయులకు సత్కారం

ఉపాధ్యాయులను వేదికపైకి సాదరంగా ఆహ్వానించి వారు అప్పుడు చెప్పిన పాఠాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయుల వద్ద కొంతమంది కన్నీటిపర్యంతమయ్యారు. ఉపాధ్యాయులు మార్గం విశ్వనాథం, శ్రీనివాసచారి, రామకృష్ణప్రసాద్, జనార్దన్, పీఈటీ రాజయ్యను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. వారితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

జ్ఞాపకాలు నెమరువేసుకున్నాం



35 ఏళ్ల క్రితం పదోతరగతి పూర్తి చేసి విడిపోయాం. అప్పటి నుంచి ఎవరి పనుల్లో వారు పడి కలువలేకపోయాం. మూడున్నర దశాబ్దాల తరువాత మిత్రులను అమెరికా నుంచి వచ్చి కలువడం, అప్పటి జ్ఞాపకాలు నెమరువేసుకోవడం మరిచిపోలేని రోజు.

– బొమ్మకంటి రుక్మయ్య, పూర్వ విద్యార్థి, అమెరికా

సంతోషంగా గడిపాం



బతుకుదెరువురీత్యా బాల్య మిత్రులంతా వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఉపాధి కోసం అమెరికాలో స్థిరపడ్డా. చిన్ననాటి మిత్రులతో ఆత్మీయ సమ్మేళనం అని తెలియగానే ఆగకుండా ఇక్కడికి వచ్చేశా. చిన్నతనంలో చేసిన చిలిపి చేష్టలు, జ్ఞాపకాలను తలుచుకొని రోజంతా సంతోషంగా గడిపాం.

– బొమ్మకంటి సతీష్, ఎన్నారై, పూర్వ విద్యార్థి

అప్పటి రోజులు గుర్తుకొచ్చాయి



బాల్యంలో 70 మందిమి కలిసి ఒకేచోట చదువుకున్నాం. 35 ఏళ్ల క్రితం చదువు చెప్పిన గురువులు, మిత్రులను కలుసుకోవడం సంతోషంగా ఉంది. వారిని చిన్నతనంలో చూసి ఇప్పుడు చూస్తే ఎంతో మార్పు వచ్చింది. వారిని కలుసుకోవడం.. రోజంతా వారితో గడపడంతో అప్పటి రోజులు గుర్తుకొచ్చాయి.

– ఎ.లక్ష్మి, పూర్వ విద్యార్థి, రాజమండ్రి

మిత్రులను కలవడానికి అమెరికా నుంచి..



మిత్రులు కలుస్తారని తెలియగానే ఒక్క క్షణం ఆగకుండా అమెరికా నుంచి ఎల్లారెడ్డిపేటకు వచ్చా. ఇలాంటి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాం. ఎప్పుడో విడిపోయిన మిత్రులంతా ఒకే వేదికపై కలవడం సంతోషంగా అనిపించింది.

– పోతు రమేశ్, యూఎస్‌ఏ, పూర్వ విద్యార్థి

మరిచిపోలేని ఘట్టం



పదేళ్లపాటు ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులంతా 35 ఏళ్లకు కలవడం మరిచిపోలేని ఘట్టం. ఈరోజు జీవితకాలం గుర్తుంటుంది. వ్యాపారాలు, ఉద్యోగాలు, ఇతర కారణాలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వారంతా ఇలా మళ్లీ కలుస్తామనుకోలేదు.

– బుస్స గంగాధర్, వ్యాపారి, ఎల్లారెడ్డిపేట



మామిడిపల్లిలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

అపూర్వ సమ్మేళనం

కోనరావుపేట: బావుసాయిపేట ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం కలిశారు. మామిడిపల్లిలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో కలుసుకొని తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించారు. సహపంక్తి భోజనాలు చేశారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఒక్కచోట సమావేశమయ్యారు. ఆటాపాటలతో గడిపారు. గురువులకు సన్మానం చేశారు.



కోనరావుపేటలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ



ఎల్లారెడ్డిపేట: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును హైదరాబాద్‌లో ఆదివారం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. మండలంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంతానికి చెందిన ఎంతోమంది యువత ఉన్నత విద్యను అభ్యసించారని, వారికి ఐటీ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. బ్లాక్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్, జిల్లా కార్యదర్శి కొండపురం శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తిశర్మ తదితరులున్నారు.

మహేందర్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదు



మాట్లాడుతున్న చక్రధర్‌రెడ్డి

ముస్తాబాద్: కేకే మహేందర్‌రెడ్డిని బీఆర్‌ఎస్ నాయకులు విమర్శిస్తే ఊరుకునేది లేదని రెడ్డి సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కనమెని చక్రధర్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మహేందర్‌రెడ్డికి ప్రజల్లో ఆదరణ రావడం చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, కొండం రాజిరెడ్డి, రాంరెడ్డి, దీటి నర్సింలు, ముచ్చర్ల శ్రీను, బాల్‌రెడ్డి, రమేశ్, నరేశ్, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, భాను తదితరులున్నారు.



చందుర్తిలో బాణసంచా కాల్చుతున్న నాయకులు



కోనరావుపేటలో బాణసంచా కాల్చుతున్న బీజేపీ నాయకులు

బీజేపీ సంబరాలు

చందుర్తి: బీజేపీ అధిష్టానం కరీంనగర్ ఎంపీ టికెట్‌ను బండి సంజయ్‌కు కేటాయించడంతో మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పోంశెట్టి రాకేశ్ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. చందుర్తి బస్టాండ్ ప్రాంతంలో టపాసులు కాల్చి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు సిర్రం తిరుపతి, చింతకుంట సాగర్, ఆది రవి, వంకాయల కార్తీక్, అయోధ్య పర్శరాములు, తిరుపతిరెడ్డి, తిరుమల్‌రెడ్డి, గడిగోప్పుల జీవన్, గణేశ్, సిరికొండ తిరుపతి, మేడిశెట్టి శ్రీహరి, మోతే రాములు తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: బండి సంజయ్‌కు కరీంనగర్ పార్లమెంట్ టికెట్ కేటాయించడంతో కోనరావుపేటలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ కూడలిలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. గొట్టె రామచంద్రం, జింక వెంకటి, వెలిశాల రవి, బొల్లారం తిరుపతి, మోతుకు మోహన్, అబ్బసాని రాములు, చల్ల జితేందర్, ముష్కం శంకర్, జిన్న అనిల్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి టపాసులు కాల్చారు.

వీర్నపల్లి: మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి స్వీట్లు పంచారు. మండల మాజీ అధ్యక్షులు బోడ మల్లేశం, నరేష్, తిరుపతి, ప్రకాష్, లింబాద్రి, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలోని పాత బస్టాండ్‌లో టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు దాసరి గణేశ్, నాయకులు కృష్ణహరి, బందారపు లక్ష్మారెడ్డి, సాయికిరణ్‌నాయక్, గాజుల దాసు, పారిపల్లి సంజీవరెడ్డి, వేణు, భాస్కర్‌రెడ్డి, దీటి నర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



కట్ట మైసమ్మకు ఘనమైన బోనాలు

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో పులిచేరుకుంట కట్ట మైసమ్మ ఆలయ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రైతు కుటుంబాలు ఆదివారం మైసమ్మ బోనాల ఉత్సవాలను నిర్వహించారు. మహిళలు బోనాలతో మైసమ్మ ఆలయానికి తరలివెళ్లారు. డప్పుచప్పుళ్ల మధ్య ఇంటికో బోనంతో వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ బద్దిబడిగే ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కనమేని చక్రధర్‌రెడ్డి, తాళ్ల రాజిరెడ్డి, నల్లనర్సయ్య, శ్రీనివాస్‌గౌడ్, దీటి నర్సింలు, శ్రీనివాస్, గజ్జెల రాజు, భాను తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ వార్షికోత్సవం



ఎల్లారెడ్డిపేట: సింగారం గ్రామంలోని హెల్పింగ్ హ్యాండ్స్ ఐదో వార్షికోత్సవాన్ని గంభీరావుపేటలోని మా అభాగ్యుల వృద్ధాశ్రమంలో ఆదివారం నిర్వహించారు. వృద్ధాశ్రమ నిర్వాహకుడు, మాజీ జెడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్ మాట్లాడుతూ వార్షికోత్సవం సందర్భంగా సొసైటీ సభ్యులు అనాథ వృద్ధులతో కేక్ కోయించడం అభినందనీయమన్నారు. వృద్ధుల కోసం 3 సీలింగ్‌ఫ్యాన్స్, 25 కిలోల బియ్యం అందించారు. కార్యక్రమంలో నవీన్, నాగరాజు, సురేష్, స్వామి, విజయ్, మల్లేశ్, శ్రీనివాస్, శమీర్ తదితరులు పాల్గొన్నారు.

సీఐకి సన్మానం



సీఐని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌గౌడ్‌ను కాంగ్రెస్ నాయకులు ఆదివారం కలిసి సన్మానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు బానోత్ రాజు, సుడిది రాజేందర్ పాల్గొన్నారు.

పోలియో చుక్కలతో అంగవైకల్యాన్ని రూపుమాపుదాం



ముస్తాబాద్‌లో పోలియో చుక్కలు వేస్తున్న నాయకులు



ఎల్లారెడ్డిపేటలో పోలియో చుక్కలు వేస్తున్న లక్ష్మణ్‌రావు



ఇల్లంతకుంటలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

చందుర్తి: రెండు పోలియో చుక్కలతో చిన్నారుల్లో అంగవైకల్యాన్ని రూపుమాపుదామని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య, జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్ అన్నారు. చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సంపత్‌కుమార్, ఎంఎల్‌హెచ్ నవీన్, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: పోలియో చుక్కల కేంద్రాలను మండల ఇన్‌చార్జి వైద్యాధికారి స్రవంతి తనిఖీ చేశారు. మండల కేంద్రంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మల్లారపు అరుణ్‌కుమార్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఏఎన్‌ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రుద్రంగి: మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఏఎన్‌ఎం విజయ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి(సిరిసిల్ల): తంగళ్లపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస, జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని 24 గ్రామాల్లో 31 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి 0–5 వయస్సు గల చిన్నారులకు అధికారులు, ప్రజాప్రతినిధులు పోలియో చుక్కలు వేశారు. మండల వైద్యాధికారిణి స్రవంతి, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమయినట్లు మండల వైద్యాధికారి వేణుమాధవ్ తెలిపారు. 28 గ్రామాలకు 8 ఆరోగ్య ఉప కేంద్రాలు, ఒక ఆరోగ్య కేంద్రం ఉన్నాయి. 3,011 మందికి చుక్కలు వేసినట్లు వైద్యాధికారి తెలిపారు. సూపర్‌వైజర్ శ్రీదేవి, రషీద్, హెల్త్ అసిస్టెంట్ అశోక్, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

బోయినపల్లి(చొప్పదండి): బోయినపల్లి మండల కేంద్రంలో పోలియో కేంద్రాలను రాష్ట్ర పరిశీలకుడు గోపికృష్ణ పరిశీలించారు. బోయినపల్లి పీహెచ్‌సీ పరిధిలో 1,022, కొదురుపాక పీహెచ్‌సీ పరిధిలో 626 మందికి, విలాసాగర్ పీహెచ్‌సీ పరిధిలో 628 మందికి చుక్కలు వేసినట్లు వైద్యులు పేర్కొన్నారు.

ముస్తాబాద్: మండలంలో నిర్వహించిన పల్స్ పోలియో విజయవంతమైందని వైద్యాధికారి గీతాంజలి తెలిపారు. 3,209 మందికి చుక్కలు వేశామన్నారు. ఎంపీపీ శరత్‌రావు, జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కోనరావుపేట: పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి వేణుమాధవ్



రుద్రంగి: చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది



బోయినపల్లిలో పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకుడు గోపికృష్ణ

మున్నూరుకాపు కార్పొరేషన్ ప్రకటించాలి

సిరిసిల్లటౌన్: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య డిమాండ్ చేశారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం మాట్లాడారు. గతంలో ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా.. కార్యరూపం దాల్చలేదన్నారు. కాంగ్రెస్ సర్కారు ఈ విషయంలో చొరవ తీసుకుని పార్లమెంటు ఎన్నికలకు ముందే తమ డిమాండ్‌ను నెరవేర్చాలని కోరారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. మున్నూరుకాపు రాష్ట్ర యూత్ అధ్యక్షుడు బండి సంజయ్, రవి, మహేందర్‌కుమార్, నీలి శంకరయ్య, కల్లూరి రాజు, అగ్గి రాములు, దుమాల రవి, బండారి శ్యామ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

బోయినపల్లి: కొత్తపేట గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం జరిగాయి. అధ్యక్షుడిగా ఇల్లందుల బాలయ్య, ఉపాధ్యక్షుడిగా లింగాల బాబు, ప్రధాన కార్యదర్శిగా మానాల నారాయణ, కోశాధికారిగా ఇల్లందుల పర్శరాం, సలహాదారుగా తాళ్లపల్లి పర్శరాం ఎన్నికయ్యారు.

చదువుపై శ్రద్ధ వహించాలి

రుద్రంగి(వేములవాడ): మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఆదివారం పాఠశాల వార్షికోత్సవం, 10వతరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకల కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. పిల్లల చదువుపై పాఠశాలలో ఉపాధ్యాయులే కాకుండా ఇంటి వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, డైరెక్టర్లు ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ వివాహం

కోనరావుపేట: మరిమడ్లకు చెందిన అఖిల్ త్రిపురలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామానికి చెందిన సౌమ్యతో ప్రేమలో పడ్డాడు. నిమ్మపల్లిలోని చర్చిలో పాస్టర్ సోమయ్య సమక్షంలో వివాహం చేసుకున్నారు.